బస చేసిన 'టోకియో ఆకసాకా హోటల్' మన దేశంలోని చిన్న టౌనంత వుంది. పెద్ద-పెద్ద కారిడార్స్‌తో. స్విమ్మింగ్ పూల్స్‌తో అందమైన పెద్ద హోటల్ అది. రెండు రోజులు టోకియోలో వుండి చూడ తగిన ప్రదేశాలన్నీ చూచాము. ఒక్కొక్క డిపార్టుమెంట్ స్టోరుకూడ చిన్న టౌనంత వుందనిపించింది ఎస్కలేటర్స్ మీద వెళ్ళటం మొదట రెండు రోజులు భయమనిపించింది కాని. తరువాత అలవాటు పడ్డాం నాలాంటి వాళ్ళం. అక్కడ టూరిస్టు బస్సువారు డిపార్టుమెంట్ స్టోరు చూపించటానికి తీసికెళ్ళినపుడు అన్ని ఫ్లోర్స్ చూపించి ఒకచోట మాకు అల్పాహార విందు యిచ్చి. దానితో పాటు గైషా కన్యలతో కిమోనా డ్రస్సు ప్రదర్శన చూపించారు అంత పెద్ద బరువైన ఆ డ్రస్సు. ముఖ్యంగా నడుముకు చుట్టుకునే అందమైన బట్ట చాలా పొడవుండటం వల్ల, ఆ బరువు అతి నాజూకైన ఆ స్త్రీలు ఎలా మోయగలుగుతారో అనిపించింది. మరో రోజు టీ ప్రదర్శనకు వెళ్ళాము టీ ఆకు బాగా ఎండక ముందే వారు గ్రీన్ టీ అని వాడతారు. పాలు, చక్కెర లేకుండా త్రాగుతారు వారు. పసరు వాసనతో చేదుగా వుంటుంది. మనం తాగలేము వారికి అలసట తెలియనీయదు వంటికి మంచిది అంటారు. బొమ్మలు తయారు చేసే ఫ్యాక్టరీ చూచాము. చేతితో తయారు చేసే అందమైన ఆ బొమ్మలు స్త్రీలే ఎక్కువ తయారు చేస్తారు.

## హాంకాంగ్

టోకియో నుండి హాంకాంగ్ విమానంలో వెళ్ళాము. విమానం క్రిందికి దిగుతున్న కొద్దీ హాంకాంగ్ పరిసరాలు, పాత గోడలు, కట్టడాలతో మిగతా చోట్లంత ఆకర్షణీయంగా లేదు. కాకపోతే ఐలెండ్ మాత్రం విమానం నుండి క్రిందకు చూస్తుంటే చాల అందంగా కనిపించాయి. నీలిరంగు సముద్రం చుట్టూ కనిపిస్తోంటే మధ్య-మధ్య చిన్న-చిన్న ద్వీపాలు చాలా కనిపిస్తాయి సముద్రానికి ఐలెండ్స్ నేలకు మధ్య యిసుక గట్టులు తీర్చి దిద్దిన బంగారు అంచుల్లా కనిపిస్తాయి. అవి మాత్రం చాలా ఆకర్షణీయమైన దృశ్యాలు. మేము బస చేసినది కొవలూన్ అనే చోట. హాంకాంగ్ అనేది ఒక ఐలెండ్.... హాంకాంగ్ కొవలూన్ రెండు ప్రదేశాలకు మధ్య సముద్రం వుంది. ఈ రెండు చోట్లకు కార్లు బస్సులు వగైరా బోటుమీద ఎక్కించి సముద్రం మీదుగా రాకపోకలు జరుగుతాయి. మేము కొవలూన్ అంతా చూచి హాంకాంగ్ వెళ్ళాము. సముద్రం దాటి హాంకాంగ్ సిటీ. బీచ్, టైగర్ బామ్ కొండల్లోని అందమైన శిల్పాలు. పార్కులు చూచాము. అవన్నీ చూచి తీరాల్సిన దృశ్యాలు. హాంకాంగ్‌లోని ప్రజల ప్రవర్తన మాత్రం మన ఇండియాను గుర్తుకు తేకపోలేదు. ప్రజలలో నమ్రత తక్కువ. జపానువారి విధేయతతో పోల్చి చూస్తే ఏమో వీరింక దురుసుగానున్నారు అను